## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు..

-మే 26 నాటికి కేరళను తాకే అవకాశం ఉందన్న ఐఎండీ


-ఇప్పటికే అండమాన్ నికోబార్ దీవులను తాకిన రుతుపవనాలు

వివరాలు 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# తేహెల్కా

ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 100 | ఆదివారం, 17 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

# ఇంధన ధరలపెంపు మోదీ విశ్వాసఘాతకచర్య



-మోదీ అసమర్థఅనాలోచిత పాలన విధానాల కారణం గా దేశఆర్థికవ్యవస్థ కుదేలు

-యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్,డీజిల్ రేట్లుపెంపు

-సామాన్యులనడ్డివిరచడమే! పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించు కోవాలని డిమాండ్!

వివరాలు 2లో..

తేహెల్కా న్యూస్ : ఐదు రాష్ట్రాల ఎన్నికలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచబోమని చెప్పి ఎన్నికలు ముగిశాక ధరలు పెంచిన కేంద్రం తీరు విశ్వాసఘాతక చర్య అని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరలపెంపునిర్ణయం ఏ మాత్రంసమర్థనీయం కాదు ఈ నిర్ణయం అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం చూపుతుంది. నిత్యావసరాల ధరలు పెరిగి

# నా కుమారుడ్ని పోలీసులకు అప్పగించాను



తేహెల్కా న్యూస్ : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడిని న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించినట్లు బండి సంజయ్ స్వయంగా వెల్లడించారు. ఈ కేసులో చట్ట ప్రకారం విచారణకు సహకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 2లో..

-బండి సంజయ్ సంచలన ప్రకటన పోక్సో కేసులో పోలీసులకు లొంగిపోయిన బండి భగీరథ్

-కుమారుడిని తానే న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించానని ప్రకటించిన బండి సంజయ్

-చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేసిన కేంద్రమంత్రి

-తాను ఏ తప్పు చేయలేదని భగీరథ్ చెబుతున్నాడన్న సంజయ్

-త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశాభావం

# బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం

-నార్సింగిలోని పోలీస్ అకాడమీ వద్ద అరెస్టు చేసినట్లు వెల్లడి

-పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నామన్న సీపీ

-ఈ నెల 8న బండి భగీరథ్‌పై పోక్సో కేసు

2

# ఢిల్లీ సర్కార్ సంచలన నిర్ణయం

**జెట్ ఫ్యూయల్‌పై భారీగా వ్యాట్ తగ్గింపు**



తేహెల్కా న్యూస్: విమానయాన సంస్థలకు భారీ ఊరట కలిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ ను భారీగా తగ్గించింది. 2

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

## ప్రధాని మోదీకి కవిత లేఖ



2

-ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ- కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ను తొలగించాలని డిమాండ్ -కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడమే ఇందుకు కారణం -హోం శాఖ మంత్రిగా ఉంటే దర్యాప్తు ప్రభావితమవుతుందని ఆరోపణ -నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి

# ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ క్రేజ్.. అలా చేస్తే మీ కష్టార్జితం గల్లంతేనన్న సీపీ సజ్జనార్!



-హైదరాబాద్ ఐపీఎల్ మ్యాచ్ టికెట్లకు భారీ డిమాండ్

-నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లతో సైబర్ నేరగాళ్ల మోసాలు

-అప్రమత్తంగా ఉండాలంటూ సీపీ సజ్జనార్ హెచ్చరిక

-అధికారిక యాప్ ద్వారానే టికెట్లు కొనాలని సూచన

మోసాలపై ఫిర్యాదుకు 1930 నంబర్‌కు కాల్ చేయాలి

తేహెల్కా న్యూస్ నగరంలో ఐపీఎల్ ఫీవర్ తారాస్థాయికి చేరుకుంది. ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈ నెల 22న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనున్న మ్యాచ్‌కు విపరీతమైన డిమాండ్ నెలకొంది.విరాట్ కోహ్లీ, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ ఆటగాళ్ల పోరును ప్రత్యక్షంగా వీక్షించాలన్న 2

# ఐదో అంతస్తు నుంచి కిందపడ్డ లిఫ్ట్..

-హైదరాబాద్‌లో తెగిపడిన అపార్ట్‌మెంట్ లిఫ్ట్

-ఆరుగురు బీఆర్ఎస్ నాయకులకు గాయాలు, ఆసుపత్రికి తరలింపు

-పార్టీ సమావేశం ముగించుకుని వస్తుండగా ఘటన



2

తేహెల్కా న్యూస్ : హైదరాబాద్‌లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. లిఫ్ట్ తెగిపడటంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు నాయకులు గాయపడ్డారు. ఈ ఘటన నిన్న సాయంత్రం మణికొండ సమీపంలోని డాలర్ హిల్స్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగింది. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# రైలు ప్రమాదం.. 8మంది మృతి



తేహెల్కా న్యూస్ : థాయిలాండ్‌లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. రైలు ఢీకొనడం వలన చెలరేగిన మంటలు బస్సును, సమీపంలోని వాహనాలను చుట్టుముట్టాయి.

# భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే

-భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పును పోలి ఉందన్న ఒవైసీ

-ఇది కూడా నమ్మకం ఆధారంగానే ఇచ్చిన తీర్పు అని విమర్శ

-ప్రార్థనా స్థలాల చట్టాన్ని, చారిత్రక ఆధారాలను హైకోర్టు విస్మరించిందని ఆరోపణ

-మోదీ ప్రభుత్వం, ఏఎస్ఐ కుమ్మక్కయ్యాయని వ్యాఖ్యలు

-ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశాభావం



తేహెల్కా న్యూస్ :మధ్యప్రదేశ్‌లోని భోజ్‌శాల-కమల్ మౌలా మసీదు సముదాయాన్ని ఆలయంగా ప్రకటిస్తూ ఆ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పోలి ఉందని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. 2లో..

## నా కుమారుడ్ని పోలీసులకు అప్పగించాను

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తన కుమారుడిని న్యాయవాదుల ద్వారా పోలీసులకు అప్పగించినట్లు బండి సంజయ్ స్వయంగా వెల్లడించారు. ఈ కేసులో చట్ట ప్రకారం విచారణకు సహకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. "చట్టం ముందు నా కుమారుడు అయినా, సామాన్యుడు అయినా అందరూ సమానమే. పోలీసులపై ఉన్న గౌరవంతోనే భగీరథ్‌ను అప్పగించాను. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే" అని స్పష్టం చేశారు. తన కుమారుడు ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడని, ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలను న్యాయవాదుల ద్వారా పోలీసుల ముందు ఉంచినట్లు వివరించారు. వాస్తవానికి, ఈ ఫిర్యాదు వచ్చినప్పుడే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని భావించినట్లు సంజయ్ పేర్కొన్నారు. ఆధారాలను చూపేందుకే ఆలస్యం అయిందని అన్నారు. ఇంకా జాప్యం చేయడం భావ్యం కాదని తన బిడ్డను పోలీసులకు అప్పగించినట్టు వివరించారు. ఆధారాలను పరిశీలించి కేసును కొట్టివేస్తారని, తప్పకుండా బెయిల్ వస్తుందని న్యాయవాదులు చెప్పారని ఆయన అన్నారు. ఇవాళే బెయిల్ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైనర్ బాలిక కుటుంబం చేసిన ఫిర్యాదు మేరకు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే.

## బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం

మైనర్ బాలిక కుటుంబం ఫిర్యాదుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈరోజు పోలీసుల ఎదుట బండి భగీరథ్ లొంగిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈ అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్పందించారు. బండి భగీరథ్‌ను నార్సింగిలోని పోలీస్ అకాడమీ వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. అతడిని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నామని అన్నారు. ఈ నెల 8వ తేదీన బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైంది. కాసేపట్లో పోలీసులు అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. బండి భగీరథ్ దేశం దాటి వెళ్ళిపోకుండా పోలీసులు ఇటీవల లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఐదు బృందాలతో పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో బండి భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

## ఢిల్లీ సర్కార్ సంచలన నిర్ణయం..

విమానయాన సంస్థలకు భారీ ఊరట కలిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)పై వ్యాట్ (వాట్)ను భారీగా తగ్గించింది. ఏటీఎఫ్‌పై ప్రస్తుతం ఉన్న వ్యాట్‌ను 25 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. విమానాలు నడిపేందుకు జెట్ ఇంజన్లలో ఏటీఎఫ్ వినియోగిస్తున్నారు. వ్యాట్ తగ్గింపునకు ఢిల్లీ సర్కార్ తాజా నిర్ణయంతో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాయాశ్రంలో ఇంధనం కొనుగోలు చేసే విమానయాన సంస్థలు తక్కువ ధరలను చెల్లించే వీలుంటుంది. 'ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 25 శాతం నంచి 7 శాతానికి తగ్గించాలని ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ఎయిర్‌లైన్స్‌కు, సాధారణ ప్రయాణికులకు లబ్ధి చేకూరుతుంది' అని ఒక అధికార ప్రకటన విడుదల చేశారు. దీనికి ఒకరోజు ముందు మహారాష్ట్ర ప్రభుత్వం సైతం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. మే 15వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, గ్లోబల్ క్రూడాయిల్ ధరల పెరుగుదల, సరఫరాలో అవాంతరాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. భారతీయ విమానాయాన సంస్థల మొత్తం నిర్వహణ ఖర్చుల్లో సుమారు 35 నుంచి 45 శాతం జెట్ ఇంధనానికే ఖర్చవుతుంది. ఏటీఎఫ్‌పై వ్యాట్ తగ్గింపు నిర్ణయంతో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి ప్రముఖ విమానయాన సంస్థలకు ఒకింత ఊరట కలుగనుంది.

## రైలు ప్రమాదం..8మంది మృతి

థాయిలాండ్‌లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. రైలు ఢీకొనడం వలన చెలరేగిన మంటలు బస్సును, సమీపంలోని వాహనాలను చుట్టుముట్టాయి. ఈ ప్రమాదంలో 8మంది మరణించగా, మరో 25 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. రైలు ఢీకొనడంతో మంటలు చెలరేగాయని, అవి బస్సును, సమీపంలోని వాహనాలకు వ్యాపించయన్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందిని, సహాయక బృందాలను ఘటనా స్థలానికి పంపినట్లు ప్రకటించారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి వచ్చాయని, బాధితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రమాదానికి గల కారణంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ఇంధన ధరలపెంపు మోదీ విశ్వాసఘాతకచర్య

ఐదు రాష్ట్రాల ఎన్నికలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచబోమని చెప్పి ఎన్నికలు ముగిశాక ధరలు పెంచిన కేంద్రం తీరు విశ్వాసఘాతక చర్య అని సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా విమర్శించారు ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరలపెంపునిర్ణయం ఏ మాత్రంసమర్థనీయం కాదు ఈ నిర్ణయం అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం చూపుతుంది. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటుఅవుతుందని మండిపడ్డారు. అసమర్థఅనాలోచిత పాలనవిధానాల కారణం గా దేశఆర్థికవ్యవస్థ కుదేలు మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆత్మ నిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించింది. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోంది. ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని విమర్శించారు. యుద్ధాన్ని సాకుగా పెట్రోల్ డీజిల్ రేట్లపెంపుసామాన్యు లనడ్డివిరచడమే ఈ పరిస్థితుల్లో ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే!ప్రపంచంలో భారత్ ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకున్న మోదీప్రభుత్వం ఈ నిర్ణయాన్నిఎలా సమర్థించుకుంటుందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించు కోవాలని డిమాండ్! ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం అని పదే పదే ప్రకటించింది. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారు. ఇది విశ్వాస ఘాతుకం అవుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి ప్రధాని మోదీకి కవిత లేఖ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కె. కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం. "కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత, ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించి పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికారం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈ కేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. "అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు.17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# భోజ్‌శాల తీర్పు బాబ్రీ మసీదు తీర్పులాంటిదే: అసదుద్దీన్ ఒవైసీ

మధ్యప్రదేశ్‌లోని భోజ్‌శాల-కమల్ మౌలా మసీదు సముదాయాన్ని ఆలయంగా ప్రకటిస్తూ ఆ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పోలి ఉందని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ తీర్పు పూర్తిగా తప్పులతో కూడుకున్నదని, అనేక ప్రాథమిక వాస్తవాలను న్యాయస్థానం విస్మరించిందని ఆయన ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒవైసీ మాట్లాడారు. బాబ్రీ మసీదు కేసులో మాదిరిగానే 'ఆస్థ' (నమ్మకం) ఆధారంగానే ఈ తీర్పు కూడా వెలువడిందని ఆయన విమర్శించారు. "బాబ్రీ మసీదు కేసులో ముస్లింల ఆధీనంలో స్థలం లేదని కోర్టు చెప్పింది. కానీ భోజ్‌శాల విషయంలో మాత్రం శుక్రవారం వరకు ముస్లింల ఆధీనంలోనే ఉంది. అక్కడ ముస్లింలు 700 ఏళ్లుగా నమాజ్ చేస్తున్నారు" అని ఆయన గుర్తుచేశారు. బాబ్రీ మసీదు తీర్పు వెలువడినప్పుడే తాను ఒక విషయం చెప్పానని, 'ఆస్థ' ఆధారంగా ఇచ్చే తీర్పులు ఇలాంటి మరిన్ని వివాదాలకు తలుపులు తెరుస్తాయని హెచ్చరించానని ఒవైసీ అన్నారు. రెండు కేసుల్లో ఇచ్చిన ఊరట కూడా ఒకే విధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు రాజ్యాంగ విలువలకు అనుగుణంగా లేదని, ఒక మతం హక్కులను హరిస్తూ మరో మతానికి అనుకూలంగా తీర్పులివ్వడం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. చారిత్రక ఆధారాలను విస్మరించారని ఆరోపిస్తూ "1935 నాటి ధార్ స్టేట్ గెజిట్, 1985 నాటి వక్ఫ్ రిజిస్ట్రేషన్, ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం-1991 వంటి కీలక అంశాలను కోర్టు పట్టించుకోలేదు. ఈ వాస్తవాలన్నింటినీ సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుని న్యాయం చేస్తుందని ఆశిస్తున్నాను" అని ఒవైసీ తెలిపారు. 1951లోనే ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఇది మసీదు అని, ఇక్కడ కేవలం ముస్లింలు మాత్రమే నమాజ్ చేసుకోవాలని, ఇతర మతాల ప్రార్థనలకు అనుమతి లేదని ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన వివరించారు. అసలు అది ఆలయం కాదని, రాజా భోజ్ సంస్కృత విద్యను ప్రోత్సహించిన ఒక 'గురుకులం' అని శాసనాలు చెబుతున్నాయని ఒవైసీ పేర్కొన్నారు. "ప్రజాస్వామ్య దేవాలయం అని మనం పార్లమెంట్‌ను పిలుస్తాం. అంతమాత్రాన అది పూజలు చేసే స్థలం కాదు. అలాగే అదీ ఒక గురుకులం మాత్రమే" అని ఆయన పోల్చారు. ఈ కేసులో పిటిషనర్లతో నరేంద్ర మోదీ ప్రభుత్వం, ఏఎస్ఐ కుమ్మక్కయ్యాయని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 12లను ఉల్లంఘించడమేనని ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. 1995లో ధార్‌లోని కొందరు ముస్లిం పెద్దలు మసీదులో మంగళవారం, బసంత్ పంచమి రోజుల్లో పూజలకు అనుమతిస్తూ ఒప్పందం చేసుకోవడం చారిత్రక తప్పిదమని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఐదో అంతస్తు నుంచి కిందపడ్డ లిఫ్ట్..

హైదరాబాద్‌లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. లిఫ్ట్ తెగిపడటంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు నాయకులు గాయపడ్డారు. ఈ ఘటన నిన్న సాయంత్రం మణికొండ సమీపంలోని డాలర్ హిల్స్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగింది. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ కార్తీక్ రెడ్డి తలపెట్టిన పాదయాత్రపై చర్చించేందుకు నాయకులు ఈ అపార్ట్‌మెంట్‌లోని ఐదో అంతస్తుకు వచ్చారు. సమావేశం ముగిశాక తిరిగి కిందికి వస్తుండగా, సాంకేతిక లోపంతో లిఫ్ట్ వైర్లు తెగిపోయి ఒక్కసారిగా కిందపడిపోయింది. ఈ ఘటనతో అపార్ట్‌మెంట్‌లో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ ప్రమాదంలో లిఫ్ట్‌లో ఉన్న ఆరుగురు నాయకులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలైనట్టు సమాచారం. వారిని మెరుగైన చికిత్స కోసం వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. మిగిలిన నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే అపార్ట్‌మెంట్ వాసులు, ఇతర పార్టీ కార్యకర్తలు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని లిఫ్ట్ నుంచి బయటకు తీసి ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉప్పల్ ఐపీఎల్ మ్యాచ్ క్రేజ్.. అలా చేస్తే మీ కష్టార్జితం గల్లంతేనన్న సీపీ సజ్జనార్!

అభిమానుల ఆతృతను సైబర్ నేరగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ యాప్‌లు, మోసపూరిత వెబ్‌సైట్ల ద్వారా టికెట్ల విక్రయం పేరుతో భారీ దోపిడీకి తెరలేపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ క్రికెట్ ప్రియులకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, 'ఎక్స్' (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్‌లలో ఐపీఎల్ టికెట్లపై ఆకర్షణీయమైన ప్రకటనలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్ట్' యాప్‌ను పోలిన నకిలీ యాప్‌లను, క్లోన్ వెబ్‌సైట్లను సైబర్ నేరగాళ్లు సృష్టించారు. అసలు యాప్‌ను తలపించేలా లోగోలు, డిజైన్లు ఉపయోగించి, తక్కువ ధరలకే ప్రీమియం స్టాండ్ టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఈ నకిలీ యాప్‌లను గూగుల్ ప్లే స్టోర్ లేదా ఏపీకే ఫైల్స్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకునేలా లింకులను పంపిస్తున్నారు. ఈ మోసాలపై సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక ఐపీఎల్ టికెట్ ప్రకటనలను నమ్మవద్దు. అధికారిక యాప్‌ను పోలిన నకిలీ లింకులను క్లిక్ చేసి టికెట్లు బుక్ చేస్తే మీ డబ్బు గల్లంతవ్వడం ఖాయం. డబ్బులు కోల్పోవడమే కాకుండా, మీ బ్యాంకు ఖాతా వివరాలు కూడా నేరగాళ్ల చేతికి చిక్కే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియా లింకులు, బ్లాక్ మార్కెట్ టికెట్ల ప్రకటనలను నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లపై నిఘా ఉంచామని, ఎవరికైనా అనుమానాస్పద సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 1930 లేదా స్థానిక సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. క్రికెట్ అభిమానులు తమ కష్టార్జితాన్ని కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు..

అధిక ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఉక్కపోతతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) చల్లటి కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నాయని శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. సాధారణంగా జూన్ 1న కేరళ తీరాన్ని తాకే రుతుపవనాలు, ఈసారి మే 26 నాటికే ప్రవేశించే అవకాశం ఉందని అంచనా వేసింది. దీనికి నాలుగు రోజులు అటుఇటుగా ఉండే అవకాశం ఉందని కూడా స్పష్టం చేసింది.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రుతుపవనాలు శనివారం నాటికి అండమాన్ నికోబార్ దీవులను తాకాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారి ఆంధ్ర, తమిళనాడు తీరాల నుంచి దూరంగా కదులుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో రుతుపవనాల రాకకు మార్గం సుగమమైందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రుతుపవనాలు ఉత్తరం వైపు పయనించే కొద్దీ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడతాయని, ప్రజలకు వేడి నుంచి ఉపశమనం లభిస్తుందని ఐఎండీ తెలిపింది. గత 21 ఏళ్లుగా ఐఎండీ రుతుపవనాల రాకపై కచ్చితమైన అంచనాలను వెలువరిస్తోంది.

# మహేశ్వరం పరిధిలో వ్యక్తి అదృశ్యం -- పోలీసుల గాలింపు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే16 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేశ్వరం గ్రామానికి చెందిన ఇప్పలపల్లి రవీందర్ రెడ్డి (53) అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. పోలీసుల వివరాల ప్రకారం,రవీందర్ రెడ్డి గత కొంతకాలంగా మనస్థాపానికి గురై ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నెల 10వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన,రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ఆయన మొబైల్ ఫోన్ ఇంట్లోనే వదిలి వెళ్లినట్లు గుర్తించారు. అనంతరం బంధువులు,స్నేహితుల ఇళ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు.దీంతో ఈ నెల 14వ తేదీన రవీందర్ రెడ్డి కుమారుడు ఉదయ్ రెడ్డి మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గుర్తులు గల వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం తెలిసినా వెంటనే మహేశ్వరం పోలీస్ స్టేషన్ లేదా కుటుంబ సభ్యులను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. తప్పిపోయిన వ్యక్తి గుర్తులు: ఇప్పలపల్లి రవీందర్ రెడ్డి,53 సంవత్సరాలు,వ్యవసాయం,5.6 అడుగులు,తెల్లని రంగు, తెలుగు మాట్లాడగలరు.సంప్రదించవలసిన నంబర్లు: ఉదయ్ రెడ్డి:9885770881, మహేశ్వరం పోలీస్ స్టేషన్ 8712662684, ఇన్‌స్పెక్టర్: 8712662368, ఎస్ఐ:8712662404.

# చల్లని కబురు



మరికొన్ని గంటల్లోనే అండమాన్‌కు నైరుతి రుతుపవనాలు
రుతుపవనాల ఆగమనానికి అనుకూల పరిస్థితులు
మే 26 నాటికి కేరళను తాకనున్న రుతుపవనాలు
పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం
అనుబంధంగా కొనసాగుతున్న ఉపరితల వాతావరణం
నేడు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వానలు.

## భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ శానిటేషన్, సిబ్బంది మున్సిపల్ ఆటో డ్రైవర్లతో సమావేశం.

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:



భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మున్సిపల్ పరిధిలోని శానిటేషన్ ఆటో డ్రైవర్లతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లా డుతూ.. పట్టణ పరిశుభ్రతలో శానిటేషన్ ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని కొ నియాడారు. ప్రతిరోజూఉదయాన్నే నిర్ణీత సమయానికి ఇంటింటికీ వెళ్లి తడి చెత్త,పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలని ఆటో డ్రైవ ర్లకు సూచించారు. సమయపాలన ప్రతి వార్డులో ఉదయం నిర్ణీత సమయానికే చెత్త సేకరణ ప్రారంభించాలి.తడి-పొడి చెత్త వేర్పాటు ప్రజలకు అవగాహ న కల్పిస్తూ తడి చెత్త,పొడి చెత్త ను వేరుగా తీసుకోవాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆ టో రాక సమయం క్రమం తప్పకుం డా పాటించాలి. డ్రైవర్లు తమ సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా,వాటి నిత్వరలోనే పరిష్కరిస్తామనిఆమె హామీ ఇచ్చారు.స్వచ్ఛ భువనగిరి లక్ష్యంగా అందరూ కలిసి పని చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,చంద్రశేఖర్ రెడ్డి,డి ఈ కొండలరావు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కైతలాపూర్ డివిజన్ లో జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న బండి రమేష్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 16:

కూకట్ పల్లి నియోజకవర్గం కైతలాపూర్ డివిజన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అంజయ్య నగర్, శ్రీహరి నగర్, ప్రగతి నగర్ లో పాదయాత్ర నిర్వహించారు ఈ పాదయాత్రలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. కాలనీలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. అంజయ్య నగర్ లో పార్కులు అభివృద్ధి, తాగునీరు, కమిటీ హాల్, రోడ్లపై అక్రమ



పార్కింగ్, ట్రాఫిక్ మరియు ముఖ్యంగా యువత పార్కుల్లో వీధుల్లో గంజాయి మందు విక్రయాలపై శాంతి భద్రత గురించి స్థానికులు తెలియజేశారు, పవన్ నగర్ లో పార్క్ ఫెన్సింగ్ మరియు చిల్డ్రన్స్ పార్క్, శ్రీహరి నగర్ లో రోడ్డు మధ్యలో వాహనాలు ఉండటం తరచూ ఆక్సిడెంట్లు కావడంతో రోడ్డు డివైడర్ కొరకు స్థానికులు తెలియజేయడం జరిగింది, ప్రగతి నగర్ నుంచి వసుంధర వెళ్లే దారిలో తరచుగా ట్రాఫిక్ సమస్యపై చెప్పడం జరిగింది దీనికి నాలాపై రాంప్ కొరకు స్థానికులు తెలియజేశారు. దీనిపై బండి రమేష్ స్పందిస్తూ వెంటనే అధికారులతో మాట్లాడి త్వరలో అన్ని సమస్యలు పూర్తి అయ్యేటట్టు చూస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కూకట్పల్లి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, తుమ్ వేణు, కర్క పెంటయ్య, సురేష్ యాదవ్, ప్రకాష్, మోయిన్, తూమ్ మనోజ్, సలీం, శంకర్, సుశీల్ యాదవ్, బాలరాజ్, అక్బర్, మహేష్ మరియు స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బర్రెలు దొంగతనం చేసిన ముగ్గురు వ్యక్తుల రిమాండ్

యాదాద్రి భువనగిరి. .తేహెల్క న్యూస్:

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో బర్రె లు దొంగతనం చేసిన ముగ్గురు వ్యక్తుల రిమాండ్.మే నెల 12 వ తేదీ నాడు బొల్లేపల్లి గ్రామానికి చెందిన గొర్ల సత్తయ్య గా/శీ భాష య్య గారి ఒక బర్రె ను గుర్తుతెలి యని దొంగలు దొంగిలించుకొని వె ళ్లినారనే ఫిర్యాదు మేరకు భువన గిరి రూరల్ పోలీస్ వారు కేసు న మోదు చేసుకొని,దర్యాప్తు చేస్తుం డగా,మరుసటి రోజు అనగా 13 వ తేదీన పిన్నిశీటి భగవంత్ రెడ్డి గా/శీ లేట్ ముత్యం రెడ్డి కి చెందిన మరొక బర్రె దొంగిలించబడిందని పిర్యాదు రాగా పై ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా,దర్యాప్తులో భాగంగా భువనగిరి రూరల్ పోలీస్ వారికి గజ్వేల్ లో దొంగలించిన బర్లను అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని




సమాచారం రాగా,వెంటనే భువన గిరి రూరల్ పోలీస్ యస్ ఐ,క్రైమ్ సిబ్బంది తో కలిసి గజ్వేల్ వెళ్ళి వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి వారిని విచారించ గా వారి పేర్లు1. షేక్ మహబూబ్ S/o నన్నేసాబ్,వయస్సు 27 సం వత్సరాలు, కులం ముస్లిం, occ లేబర్,R/o H.No. 2-66, యాదా ద్రి భువనగిరి జిల్లా,భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామం,సెల్ నెం.9381746191, 2. పోతిరెడ్డి మల్లారెడ్డి స/ఓ ముత్యం రెడ్డి, వ యస్సు 23 సంవత్సరాలు,కులం రెడ్డి, Occ లేబర్ R/o H.No.1-149, యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మా పురం గ్రామం,ఆధార్ నెం. 3167 2268 0391,సెల్ నెం.6304383 835. 3 ధరావత్ హట్యు S/o జగ న్, వయస్సు 54 సంవత్సరాలు, కులం లంబాడా,వ్యాపారం కాటిల్ లంబాడా గ్రామం.తుర్కపల్లిమండ లం,ఆధార్ నెం.5514 576211 20, సెల్ నెం 9603284718 అని తెలిపినారు. వీరిలో మహబూబ్ అనేవ్యక్తి కర్క పట్ల లోని ఒక ప్రైవేటు కంపనిలో పని చేస్తూ,అదే కంపెనీ లో పని చేస్తున్న పోతిరెడ్డి మల్లారెడ్డి తో పరిచయం పెం

# విసిగిపోయి "టీ పాయింట్" పెట్టుకున్న నిరుద్యోగి

-నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేసిన కాంగ్రెస్
-ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి.


ఎల్.బి.నగర్,మే 16,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నిరుద్యోగ యువత స్వయంగా ఏర్పాటు చేసుకున్న "ఆస్పరెంట్ అడ్డా- టీ పాయింట్" వద్ద నిరుద్యోగులతో టీ తాగుతు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ ప్రాంతంలో నిరుద్యోగ యువతను కలిసి పలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉద్యోగ ఖాళీలను త్వరగా భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు న్యాయం చేస్తామని, పారదర్శక నియామక వ్యవస్థ తీసుకువస్తామని, "జాబ్ క్యాలెండర్" విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతి అంశాన్ని పరిశీలిస్తామని, గ్రూప్స్, డీ ఎస్ సి తదితర నియామకాలను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువత సమస్యలకు ప్రాధాన్యం



ఇస్తామని అప్పట్లో చెప్పారని తెలిపారు. అలాగే ప్రియాంక గాంధీ వాద్రా ప్రకటించిన "యూత్ డిక్లరేషన్"లో తెలంగాణలో ఖాళీగా ఉన్న సుమారు 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, గ్రూప్స్, డి ఎస్ సి, పోలీస్ తదితర నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తామని, విద్యార్థులు మరియు నిరుద్యోగులకు రూపాయలు 5 లక్షల వరకు "విద్యా భరోసా కార్డు" అందిస్తామని, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ మరియు ఉద్యోగ అవకాశాలు పెంచుతామని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను సమయానికి విడుదల చేస్తామని, గిగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.ఈ హామీలను నమ్మి యువత ఊరు ఊరు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరిందని, కానీ ఇప్పుడు ఆ హామీలు నీటి మూటలయ్యాయని విమర్శించారు. ఉద్యోగాల ఊసే లేకుండా నిరుద్యోగ యువతను ప్రభుత్వం నిరాశలోకి నెట్టిందన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించినప్పటికీ దానిపై స్పష్టత లేకపోవడం నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తోందన్నారు. అదేవిధంగా జీవో 29 మరియు జీవో 46లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్-1 నియామకాల్లో చోటుచేసుకున్న అనుమానాలపై ఎస్ ఐ టి ఎంక్వయిరీ నిర్వహించి పారదర్శక విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో భారస పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సుధీర్ రెడ్డి హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వరరావు,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ మరియు నిరుద్యోగ జేఏసీ నాయకులు ఇంద్రనాయక్, శంకర్, శింబు నాయక్,భూక్యాకుమార్,నవీన్ పట్నాయక్, సింధురెడ్డి,ఆకాష్,అంజలి,శ్రీదేవి,అశోక్,నందు,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి దర్శనం చేసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్







యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వా మి దర్శనం స్వాగతం అనంతరం సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు శాలువాతో ఘనంగా సన్మానం. వారు మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు గాని సన్న బియ్యం రుణమాఫీ ఉచిత రెండు వందల యూనిట్లు కరెంటు ఉచిత మహిళలకు బస్సు ఫ్రీ.మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజ ల్లోకి తీసుకువెళ్లి పార్టీ ప్రతిష్ట కొర కు ప్రజా ప్రభుత్వం రాష్ట్రం ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డినాయ కత్వంలో అలాగే పిసిసి అధ్యక్షు లు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా మంత్రులు అలాగే ప్రభుత్వ విప్పు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో యాదా ద్రి జిల్లా బూతు స్థాయి కమిటీలు మండల స్థాయి కమిటీలు టౌన్ స్థాయి కమిటీలు వేసి బలోపేతం చేయాలి రాబోయే రోజుల్లో కాంగ్రె స్ పార్టీ మరెన్నో సంక్షేమ పథకా లు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారకార్య క్రమం చేసి మనం చేసిన అభివృ ద్ధి రాబోయే రోజుల్లో మళ్లీ కాంగ్రెస్ అధికారం రావాలని అన్నారు. మరియు పిట్టల బాలరాజు మాట్లాడుతూ... రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి రాష్ట్ర కార్పొరేషన్ కా నీ ఎమ్మెల్సీ గాని ఇవ్వాలి 2023 లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి అసెం బ్లీ నియోజకవర్గంగా సేవ దళ్ నా యకులు గెలుపు కొరకు పనిచేసి న పార్లమెంటు ఎన్నికల్లో విజయం కొరకు సేవాదళ్ బూతు స్థాయిలో పనిచేసినవ్ పార్టీ కోసం నిరంతరం శిక్షణ శిబిరాలు ట్రైనింగ్ క్యాంపు లు మున్నా ఎగ్జిబిషన్ గ్రౌండ్లో రా ష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి ఆరు రోజులు ట్రైనింగ్ క్యాంపు జరిపి నం ఇంకా రాబోయే రోజుల్లో కూ డా జిల్లా స్థాయిలో శిక్షణ శిబిరాలు సేవాదళ్ క్యాంపులు నిర్వహిస్తాం .

# ఈనెల 21 వ తేదీ నుండి జూన్ 1 వరకు సరస్వతీ నదీ అంత్య పుష్కరాలు





-మొదటి రోజు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి, రాష్ట్ర గవర్నర్ ల పుణ్య స్నానాలు
-సచివాలయంలో ఏర్పాట్లను సమీక్షించిన మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు

తెహల్కా హైదరాబాద్:

ఈనెల 21 వ తేదీన కాళేశ్వరంలో ప్రారంభం కానున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, ఈ పుష్కరాలకు హాజరయ్యేవారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లను చేపడుతున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు తెలిపారు. సరస్వతీ అంత్య పుష్కరాల ఏర్పాట్లపై నేడు డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్ రెడ్డి, ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మే 21 వ తేదీ ఉదయం 5.43 గంటలకు కంచి కామకోటి పీఠం స్వామి జగద్గురుశంకర విజయేంద్ర సరస్వతీ పుణ్య స్నానం ఆచరించి సరస్వతీ అంత్య పుష్కరాలను ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈసారి దాదాపు 30 నుండి 40 లక్షల మంది ఈ అంత్య పుష్కరాలకు హాజరయ్యే అవకాశం ఉందని, వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రధానంగా కాళేశ్వరం ఆలయంలో దర్శనాలు, పుష్కర స్నానాలకు వచ్చే వివిధ పీఠాధిపతులకు తగు ఏర్పాట్లు, పుష్కర ఘాట్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర స్ఫూర్తితో సరస్వతి అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజి ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారని, ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ అంత్య పుష్కరాల అనుభవాలు రానున్న గోదావరి పుష్కరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ అంత్య పుష్కరాలకు విస్తృతమైన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేసినందున పెద్ద సంఖ్యలో యాత్రికులు హాజరయ్యే అవకాశమున్నందున శానిటేషన్, ట్రాఫిక్, ప్రోటోకాల్, రవాణా, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, 2012 లో జరిగిన సరస్వతి పుష్కరాలకు కేవలం 2 లక్షల మంది మాత్రమే హాజరవగా, గత సంవత్సరం జరిగిన ఆది పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు. ఈ అంత్య పుష్కరాలలో ప్రతి రోజు హోమాలు, ఘాట్ వద్ద హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు, తెప్పోత్సవం నిర్వహణతో పాటు పెద్ద పిండ ప్రదానాలు జరుగుతాయని అన్నారు. మొదటి రోజు కంచి స్వామిజీతోపాటు రాష్ట్ర గవర్నర్ గారు కూడా పుణ్య స్నాలకు హాజరవుతారని అన్నారు. ఈసారి ప్రత్యేకంగా ఒక మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు మాట్లాడుతూ, అతిథి గృహాలు, 100 గదుల చౌల్ట్రీ, ఘాట్ వద్ద టెంట్ హౌస్ ల ఏర్పాటు, ప్రముఖులకు ఆహ్వానాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లకు రెవెన్యూ శాఖ సమన్వయం చేపడుతోందని అన్నారు. రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు ఏర్పాటు చేయడం, షటిల్ బస్సులు నడపడం, రవాణా సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, ఘన వ్యర్థాల తొలగింపు వంటి ఏర్పాట్లు గ్రామీణ నీటి సరఫరా శాఖ చేస్తుందని అన్నారు. అలాగే, వైద్య ఆరోగ్య శాఖ 12 రోజుల పాటు వైద్య శిబిరాలు, అంబులెన్సులు, మందులు, అత్యవసర బృందాలను ఏర్పాటు చేస్తుందని, పోలీసు శాఖ తగిన పార్కింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, రూట్ మ్యాపులు, లేఅవుట్ తయారీ, వాచ్ టవర్లు, సీసీటీవీ పర్యవేక్షణ, వాకీటాకీలు, మొబైల్ కనెక్టివిటీ, సూచిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని పేర్కొన్నారు. ఈసమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ చంద్రన్, జెన్ కో ఎండీ హరీష్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, భూపాల పల్లి ఎస్పీ వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు స్థానిక వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి

-సిద్దిపేట పోలీసులు హెచ్చరిక

తెహల్కా హైదరాబాద్:

ఆరుతేరిన దొంగల ముఠా సిద్దిపేటలో వీలుగాక కరీంనగర్లో ఆభరణాల దుకాణం లో దోచుకెళ్లిన దొంగలు పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం కరీంనగర్లో దోపీడీ చేసిన ముఠా అంతకు ముందే నకిలీ ఆధార్ కార్డ్స్ తో సిద్దిపేట లాడ్జ్ లో రెండు వారాల పాటు ఉండి పట్టణం లో గల నగల దుకాణాలను నఖసిఖ పర్యంతం పరిశీలించడానికి రెక్కీ నిర్వహించారని తెలియవస్తుంది. దోపీడీ అనంతరం సి సి కెమెరాలకు చిక్కకుండా పారిపోయేందుకు ప్రణాళికలో భాగంగానే కరీంనగర్ ధర్మపురి ను అనువుగా భావించినట్లు తెలుస్తుంది. ధర్మపురి నుండి మహారాష్ట్రకు పోయేందుకు నదీ మార్గం ద్వారా సులువుగా బయటపడొచ్చు అనే నిర్ధారించుకున్న బంగారు దొంగల ముఠా సిద్దిపేటను వదిలి కరీంనగర్ లో బసచేసి తమ పని కానిచ్చారన్నది పోలీసుల నుంచి వచ్చిన సమాచారం. సిద్దిపేటలో దొంగలు పలు బంగారు నగల దుకాణాల ను దోచుకోవడానికి రెక్కీ నిర్వహించారన్న సమాచారంతో స్థానిక వ్యాపారుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో నన్న భయాందోళనలు చెందుతున్న సందర్భం నేడు. ప్రజలు స్థానిక వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పట్టణం లో గస్తీని కూడా పెంచేశారు

# జవహార్ నగర్ చోరీ!నేపాలీ దంపతుల అరెస్టు



మే, 17 తెహల్కా

జవహార్ నగర్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులను కట్టేసి భారీ చోరీ చేసిన నేపాలీ దంపతులను పోలీసులు నేపాల్ సరిహద్దులో అరెస్టు చేశారు. 75 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ జవహార్ నగర్ లో రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులను కట్టివేసి చోరీకి పాల్పడి పారిపోయిన నెపాలీ దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. పనిమనిషిగా ఇంట్లో చేరి పక్కా పథకంతో ఈ నెల 12న చోరికి పాల్పడిన నేపాలీ దంపతులు మమత, ఆమె భర్త రమేశ్‌తో పాటు సబీనాను నేపాల్ సరిహద్దులో పట్టుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీకి పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు. జవహర్‌నగర్ ఠాణా పరిధిలోని గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో రిటైర్డ్ ప్రొఫెసర్ దంపతులను కట్టేసి నెపాలీ ముఠా చోరీకి పాల్పడింది. 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ.30 వేల నగదు, 3 వేల డాలర్లతో పరారయ్యారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాల తో గాలించి నిందితులను పట్టుకోగలిగారు మరోవైపు జూబ్లీహిల్స్‌లో హత్యకు గురైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

# నసీమ్ ఆరిఫీ ఉర్దూ మీడియా అవార్డ్స్





తెహల్కా హైదరాబాద్ :

నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో శనివారం "నసీమ్ ఆరిఫీ ఉర్దూ మీడియా అవార్డ్స్--2025" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సీఈటీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ మీడియా అకాడమీ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.ఉర్దూ భాష, సాహిత్యం, జర్నలిజం అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రముఖ ఉర్దూ జర్నలిస్టు దివంగత నసీమ్ ఆరిఫీ సేవలను స్మరించుకుంటూ ఈ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి, సీనియర్ దౌత్యవేత్త డాక్టర్ ఆసఫ్ సయీద్ హాజరై ప్రసంగించారు. ఉర్దూ మీడియా సమాజంలో నసీమ్ ఆరిఫీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. యువ జర్నలిస్టులు నిబద్ధతతో, సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నసీమ్ ఆరిఫీ పై అకాడమీ ముద్రించిన చిరు పుస్తకాన్ని మొనొగ్రఫ్ ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమానికి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా అకాడమీ ఏర్పాటు గూర్చి వివరిస్తూ 1996 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అకాడమీ స్థాపించినప్పుడు తొలి చైర్మన్ గా భాద్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టుల జీవిత చరిత్రలు, అనుభవాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు 12 మోనోగ్రాఫ్‌లను విడుదల చేసినట్లు తెలిపారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో పుస్తకాలు చదివేందుకు సమయం దొరకని పరిస్థితుల్లో, ఈ మోనోగ్రాఫ్‌లు జర్నలిజం రంగ రంగంలో లబ్ధ ప్రతిష్టుల గురుంచి తెలుసుకునే అవకాశం కల్పించాంమని తెలిపారు. కార్యక్రమాన్ని జజు× ఫౌండేషన్ వ్యవస్థాపకులు సయ్యద్ బషారత్ అలీ నిర్వహించారు. అవార్డుల ప్రాముఖ్యతపై మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగం డీన్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఎహ్తేశామ్ అహ్మద్ ఖాన్ ప్రత్యేకంగా ప్రసంగించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు అమీర్ ఉల్లా ఖాన్ కూడా కార్యక్రమంలో పాల్గొని ఉర్దూ మీడియా అభివృద్ధిపై తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన ప్రముఖ ఢిల్లీ మురాదాబాద్ కి జీవిత సాఫల్య పురస్కారం యామీన్‌అన్సారీ, మహమ్మద్ అలీమొహియుద్దీన్ ఎండీ ఫజల్ బైగ్, రోహిణి సింగ్ కు నసీమ్ అరిఫీ ఉర్దూ మీడియా అవార్డ్స్-2025 ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ జర్నలిస్టు మాజిద్, పలువురు సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, సాహితీవేత్తలు మరియు ఉర్దూ భాషాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో తెలంగాణలో భూముల ధరలు పెంపు:మంత్రి పొంగులేటి



మే, 17 తెహల్కా

తెలంగాణలో త్వరలో భూముల మార్కెట్ విలువ పెంచనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.హైదరాబాద్లో సైంటిఫిక్ భూము మార్కెట్ విలువ కనీసం రూ.15 లక్షలు పెరిగే అవకాశం ఉందని,ఇన్నర్,ఓఆర్ఆర్ పరిధిలో దీనిని క్రైటీరియాగా తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం అరవింద్ సుబ్రహ్మణ్యం రిపోర్టు ఆధారంగా రెండుసార్లు భూముల విలువ పెంచిందని,అయితే 2022 నుంచి ఇప్పటి వరకు భూముల మార్కెట్ విలువ పెంచలేదని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎలా.

-మా రైతులను పట్టించుకోరా.ఆరు గాలం కష్టపడి పండించిన పంట ను రైతు అమ్ముకునే పరిస్థితిలేదు. పడమటి జగన్మోహన్ రెడ్డి.

యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:



భువనగిరి నియోజకవర్గంలోని మిల్లుల వద్ద ఎక్కడిక్కడ నిలిచి పోయిన ధాన్యం లారీలు రోజులు గడుస్తున్నా కదలని ధాన్యం లారీ లు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతు అమ్ముకునే పరిస్థితి లేదు.రైతులకుజరుగుతున్న నష్టం పట్ల ప్రభుత్వం ఆలోచన చేయాలి
రోజులతరబడిఉండటం వల్లఒక్కొ ధాన్యం బస్తానుండి కనీసం 4 కిలో ల ధాన్యం తరుగు కింద కట్ చేస్తు న్నారు. అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కొ ధాన్యం కొనుగోలు కేంద్రంలో 100 మంది రైతులు ఉంటే ఇప్పటి వరకు కనీ సం 10%శాతం మంది రైతుల ధా న్యంకొనుగోలుకూడా జరగ లేదు అంటే ధాన్యం కొనుగోలు పరిస్థి తులు ఎంత దయనీయమైన స్థా యిలో ఉన్నాయో అర్థం చేసుకో వచ్చు.ఋతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు పడే అవకాశం ఉం టుందని వాతావరణ శాఖ హెచ్చ రికలు జారీ చేసింది ఐనా కూడా ప్రభుత్వంలో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉంది. మరి ఈ అలసత్వానికి కారణం ఎవరు.ఈ అధికార పార్టీ నిర్లక్ష్యం కాదా ఈ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కాదా లారీ లు వస్తలేవు అని అమాలి లేదని గోదాములు ఖాళీలేవని రైస్ మిల్ల ర్లు మా మాట వినడం లేదని రైతు లని నానాగోసలు పెడుతున్న ఈ యంత్రాంగమా ఖబర్దార్.

# పెట్రోల్,డీజిల్ ధరల పెంపును వెం టనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యం లో ధర్నా.వడ్ల కొనుగోళ్లలో రైతుల ను ఇబ్బంది పెట్టొద్దు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..

యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

పెట్రోల్,డీజిల్ ధరలను కేంద్ర ప్రభు త్వం వరుసగా పెంచడం వల్ల సా మాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. శనివారం పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భువనగిరిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్నా అనంతరంజిల్లా పార్టీ కార్యా లయంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా,పెట్రోల్ మరియు డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు మరింత పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడుతోందన్నారు.కేంద్ర ప్ర భుత్వం కార్పొరేట్ సంస్థలకు మే లు చేసే విధానాలు అవలంబిస్తూ




ప్రజలపై పన్నుల భారం మోపుతోం దని ఆరోపించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథకు సంబంధించిన అంశంపై కూడా స్పందిస్తూ అధికారంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. చట్టం అందరికీ సమానంగా అమ లుకావాలని,రాజకీయ ప్రభావంతో ఎవరూ తప్పించుకోరాదని పేర్కొ న్నారు.ప్రజాస్వామ్యంలోన్యాయం పారదర్శకత



కాపాడాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వడ్ల కొనుగో లు ప్రక్రియలో రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని,కొను గోలు కేంద్రాల్లో సరైన సదుపాయా లు లేకపోవడం,ధాన్యం తూకాల్లో ఆలస్యం,తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం, చెల్లింపులు సకాలంలో చేయకపో వడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నార నిపేర్కొన్నారు.

# రంగారెడ్డిలో దిశ మీటింగ్ -- శాఖల పనితీరుపై సమీక్ష

-పథకాల అమలులో సమన్వయం అవసరం: ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే16 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వివిధ శాఖల పనులపై సమీక్ష నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్య,వైద్యం,గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం,పంచాయితీ రాజ్,పౌర సరఫరాలు, పరిశ్రమలు,పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, ఉద్యానవనం,మిషన్ భగీరథ, గృహ నిర్మాణం,రహదారులు తదితర శాఖల పనితీరును జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి సమీక్షించారు.ప్రభుత్వ పథకాలపై గ్రామాలు,మండలాలు,పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ సూచించారు.అంగన్వాడీల్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని,పిల్లలకు పోషకాహారం, గుడ్లు,పాలు అందించాలని చెప్పారు.బాల్యవివాహాల నివారణపై దృష్టి పెట్టాలని,పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖకు సూచించారు. అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని, మత్స్యకారులకు శిక్షణతో పాటు అవసరమైన వలలు అందించాలని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.బ్యాంకు రుణాలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి,ముద్ర, విశ్వకర్మ వంటి పథకాల ద్వారా లబ్ధిదారులకు త్వరగా రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు.జిల్లాలో అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేయాలని,పాడి ఉత్పత్తి పెంపుపై చర్యలు తీసుకోవాలని సూచించారు.పశు




వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంపై స్పందించిన కలెక్టర్, గోపాలమిత్ర పథకం ద్వారా సేవలు మెరుగుపరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, కసిరెడ్డి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటా

త్యాగధనుల కళ్లలో నీళ్లు రానివ్వను

తెహెల్కా హైదరాబాద్ :

పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబ సభ్యుల కళ్లలో నీళ్లు రానివ్వనని, అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న అన్నారు. కామ్రేడ్ మారోజు వీరన్న 27 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన అమరవీరుల కుటుంబాలతో కలిసి సూర్యాపేట జిల్లా కర్విరాల కొత్తగూడెంలో మారోజు వీరన్న స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్ల రాజయ్య, గిరగాని బిక్షపతి, న్యాయవాదులు జన్ను పద్మ, క్రు పావని తదితరులతో కలిసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్రాహ్మణీయ ఆధిపత్య దోపిడీ కులాలు చేసిన దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా తెలంగాణతో పాటు దేశంలో ఎన్నో వీరోచిత పోరాటాలు జరిగాయని ఆ పోరాటాల్లో వేలాదిగా యుద్ధ వీరులు అమరులయ్యారని, ఆ అమవీరుల కుటుంబాల బతుకు దుర్భరంగా మారిందని అలాంటి అమవీరుల కుటుంబ సభ్యులను గుర్తించి వారి జీవితాలను బాగు పరిచే కార్యక్రమం తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీసుకుంటుందని అన్నారు. చమట చుక్కలు, కన్నీటి చుక్కలు, నెత్తురు చుక్కల చరిత్రలో మెజార్టీ అణగారిన ప్రజలు ఉన్నారని, అలాంటి సమాజాన్ని ఐక్యం చేసి కన్నీటి చుక్కలు లేని సమాజాన్ని, నెత్తురు చిమ్మని రాజ్యాన్ని నిర్మిస్తానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి ఆర్ పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కులం భారతదేశంలో ఉందని, వేల ఏండ్లుగా ఈ కులాలను అడ్డు పెట్టుకొని పాలకులు దోపిడీ పాలన కొనసాగిస్తున్నారు. కులం నిర్మూలన కాకుండా వర్గం నిర్మూలన కాదని బోధించి పోరాటం మార్గం చూపించిన మహాత్మా జ్యోతిరావు పూలే, పెరియార్, సాహు మహారాజ్, బాబా సాహెబ్ అంబేద్కర్ కాన్షీరాంల సిద్ధాంత పునాదితో, మార్క్స్ చూపించిన వర్గ నిర్మూలన సిద్ధాంతాని జమిలిగా కుల, వర్గ నిర్మూలన కోసం వీరోచిత పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను 27 ఏండ్ల క్రితం ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ లో చంపిందని అన్నారు. వీరన్న అమరుడైన ఆయన చూపిన ఉద్యమ బాట నేటికి అణగారిన ప్రజల్లో సజీవంగా ఉందని, స్వాతంత్ర పోరాటం మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన వరకు జరిగిన అన్ని పోరాటాల్లో త్యాగాలు సామాన్య ప్రజలవని, భోగాలు




దోపిడీ కులాలవని ఆస్థితిని మార్చాల్సిన అవసరముందని అన్నారు. మారోజు వీరన్న కలలుకన్న రాజ్య నిర్మాణం కోసం తెలంగాణలో తీన్మార్ మల్లన్న కంకణం కట్టుకున్నాడని, సామాన్యుడు చట్టసభల్లో ఉన్నపుడే సమానత్వం వస్తుందని మల్లన్న చేస్తున్న రాజకీయ యుద్ధంలో రాష్ట్రంలోని అణగారిన ప్రజలు చేరాలని పిలుపునిచ్చారు. ఇంతవరకు ఉత్పత్తి శక్తిగా ఉన్న బి.సి సమాజం బతుకలేక బలిదానాలు చేసుకుంటున్నారని, బి.సి సమాజం బ్రతకాలంటే బి.సి లు మల్లన్న నాయకత్వంలో రాజకీయ శక్తిగా ఎదగాలని అన్నారు.




manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,56,930 | 10gms |
| 22 kt | ₹ | 1,43,850 | 10gms |
| SILVER | ₹ | 2,90,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్లో దళితుడిపై థర్డ్ డిగ్రీ..!

-కెవిపిఎస్,ఎమ్మార్పిఎస్,ఎరుకల సంఘం నాయకుల డిమాండ్

మే, 17 తెహెల్కా

నల్లగొండ రూరల్ మండలం కుదవన్‌పూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి శంకర్(45) అనే ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని దొంగతనం కేసు పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రూరల్ ఎస్ఐ సైదాబాబు మరియు నలుగురు కానిస్టేబుళ్లు విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి తీవ్రంగా హింసించడం అమానుషమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎమ్మార్పిఎస్--ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షమయ్య,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహాలు తీవ్రంగా ఖండించారు. నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు కొత్తపల్లి శంకర్‌ను కలిసి పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... గ్రామానికి చెందిన ఎన్ని జాన్‌రెడ్డి ఇంట్లో బంగారం పోయిందనే అనుమానంతో ఈ నెల 9వ తేదీన జరిగిన ఘటనపై,15వ తేదీన శంకర్‌ను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించారని తెలిపారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా పోలీసులు విచక్షణ కోల్పోయి బట్టలు ఊడదీసి దారుణంగా కొట్టడంతో పాటు బూతు మాటలు మాట్లాడుతూ కులం పేరుతో దూషించారని ఆరోపించారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శంకర్ ప్రస్తుతం నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నాడని,ఒక వ్యక్తిని అనుమానితుడిగా పిలిచి విచారణ చేయడం వరకు పోలీసులకు అధికారాలు ఉన్నప్పటికీ,చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించడం మానవ హక్కుల ఉల్లంఘనతో పాటు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ఇటీవల కాలంలో పోలీసుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని,ముఖ్యంగా పేదలు,దళితులపై అణచివేత ధోరణి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.బాధితుడిపై దాడికి పాల్పడిన రూరల్ ఎస్ఐ సైదాబాబు మరియు సంబంధిత నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ప్రకటించారు.

# సూర్యాపేట ఎస్ఐ శివతేజ పై ఎలాంటి ఫిర్యాదు రాలేదు ఎస్పీ నరసింహ




మే, 17 తెహెల్కా

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శివతేజపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు అందలేదని జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు.ఇటీవల ఓ మహిళ తనను ఓ వ్యక్తి వేధిస్తున్నాడంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ,అనంతరం ఆమె స్వచ్ఛందంగా ఆ కేసును వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టిన పోలీసులకు,సంబంధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం...ఎస్ఐ శివతేజకు వాయిస్ మెసేజ్ పంపగా, "స్టేషన్‌కు వచ్చి పూర్తి వివరాలు చెప్పండి" అని మాత్రమే సూచించినట్లు వెల్లడైంది.పోలీసులపై ఎలాంటి ఆరోపణలు వచ్చినా వాటిని శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని,ప్రతి అంశంపై అంతర్గత విచారణ (ఇంటర్నల్ ఎంక్వయిరీ) తప్పనిసరిగా నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.విచారణలో ఎవరి తప్పు బయటపడినా,వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో నిరాధార ఆరోపణలు చేసే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలి



మే, 17 తెహల్కా

బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బీఎల్ఏ ల నియామకం జాబితాను నిర్ణీత ఫార్మాట్ ప్రకారం అందించాల్సిందిగా రాజకీయ పార్టీలను మరోమారు లిఖితపూర్వకంగా లేఖల ద్వారా కోరాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ అమలు తీరుపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. గడిచిన వారం రోజుల నుండి ప్రత్యేక చొరవ చూపుతున్న ఫలితంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో కూడా మ్యాపింగ్ ప్రక్రియలో ఆశించిన పురోగతి వచ్చిందని, గడువు లోపు మ్యాపింగ్ ను పూర్తి చేసేలా ప్రణాలికాబద్దంగా కృషి చేస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ ను వెలువరించిన నేపథ్యంలో రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి నిర్ణీత ఫార్మాట్ లో వారి వివరాలు సమర్పించేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా, తీవ్ర జాప్యం జరుగుతోందని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలోనైనా బీ.ఎల్.ఓల సత్వర నియామకం ఆవశ్యకత గురించి నొక్కి చెప్పాలని, ప్రతీ వారం ఈ.ఆర్.ఓల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎస్.ఐ.ఆర్ అమలు తీరు గురించి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో బీ.ఎల్.ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పక్కాగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారికి సహకారం అందించేందుకు వీలుగా వాలంటీర్లను సమకూర్చాలని ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్ళిన, రెండు చోట్ల పేర్లు కలిగిన ఓటర్లను మ్యాపింగ్ సందర్భంగా ఖచ్చితంగా గుర్తించేలా చూడాలన్నారు. తప్పులు లేకుండా ఎన్యుమరేషన్ ఫారం ఎలా నింపాలి అనే దానిపై బీ.ఎల్.ఓలకు శిక్షణ అందించాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారంల పంపిణీ జూన్ 15వ తేదీ లోపు పూర్తి అయ్యేలా ప్రణాలికాబద్దంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రముఖుల ఓటరు మ్యాపింగ్ పూర్తయ్యిందా లేదా అన్నది ఈ.ఆర్.ఓలు స్వయంగా పరిశీలన జరపాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరు, ప్రగతి గురించి రోజువారీగా ఆన్లైన్ లో వివరాలు పొందుపర్చాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సాంకేతిక సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాల వారీగా బీ.ఎల్.ఓల పేరు, ఫోన్ నెంబర్లతో కూడిన వివరాలను ఓటర్లకు తెలిసేలా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. ముఖ్య కూడళ్ళలో బీ.ఎల్.ఓల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గుర్తింపు కార్డులు లేని బూత్ లెవల్ అధికారులకు క్యూ.ఆర్ కోడ్ తో కూడిన ఐ.డీ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాగా, 6, 7, 8 ఫారాల పెండింగ్ క్లెయిమ్ లను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని, ఎస్.ఐ.ఆర్ అమలు కావడానికి ముందే జూన్ 5వ తేదీ లోపు అన్ని క్లెయిమ్ లు పరిష్కారం కావాలని గడువు విధించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీ.ఆర్.ఓ గీత, నిజామాబాద్ ఆర్.డీ.ఓ రాజేంద్రకుమార్, బాన్సువాడ ఆర్.డీ.ఓ రవీందర్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, సీ.పీ.ఓ రతన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సింహావలోకనం విజయవంతం చేయండి

-ఎంపీ ఈటల రాజేందర్.

హైదరాబాద్, మే, 17 తెహల్కా

తెలంగాణ రాష్ట్రంలో దళిత జాతి తర్వాత అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గాల్లో ముదిరాజ్, తెనుగు సామాజిక వర్గాలు ప్రధానమైనవి. బీసీ వర్గాల్లో ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో ముదిరాజ్ వర్గం ఇంకా వెనుకబడిన స్థితిలో ఉంది. అనేక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మేధావులు, ప్రొఫెషనల్స్, విద్యార్థులు, ఉద్యోగులు వర్గంలో ఉన్నప్పటికీ సమాజంలో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఇంత పెద్ద జనాభా, సామర్థ్యం ఉన్నప్పటికీ పేదరికంలో మగ్గడం సింహావలోకనం చేసుకోవాల్సిన విషయం. రాబోయే




తరాలకు దిశ దశ ఏమిటి అన్నదానిపై ఇప్పుడు నుంచే చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ముదిరాజ్ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో



ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు జనవిహార్‌లో "ముదిరాజ్ సింహావలోకనం" సభ నిర్వహించబడుతోంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ ప్రొఫెషనల్స్, మేధావులు, ఉద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనండిని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

## మావోయిస్టు పార్టీలో పనిచేసి ఇటీవల లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన సభ్యులకు రివార్డులను అందజేసిన



-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

మే, 17 తెహల్కా

ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ క్యాడర్లకు చెందిన 10 మంది సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన చేతుల మీదుగా అందజేశారు.మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వారి క్యాడర్ ను బట్టి తెలంగాణ ప్రభుత్వం రివార్డులను ప్రకటించింది.10 మంది సభ్యులకు గాను 55,60,000/-(యాభై



ఐదు లక్షలు) రూపాయలను ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు.ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వారందరికి ప్రభుత్వం తరపున రావాల్సిన రివార్డు నగదును ఎస్పీ రోహిత్ రాజు అందజేశారు. రివార్డులను అందుకున్న వారిలో స్టేట్ కమిటీ మెంబెర్ - 01,డివిజనల్ కమిటీ మెంబర్స్ - 01, ఏరియా కమిటీ మెంబెర్స్ - 06, దళ సభ్యులు - 02 లు ఉన్నారు. ప్రస్తుతం వారి స్థితిగతుల గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.రివార్డులను అందుకున్న సభ్యులకు ఎస్పీ కొన్ని సూచనలను చేశారు.రివార్డుల ద్వారా అందుకున్న నగదును విలాసాలకు



ఉపయోగించకుండా, సక్రమ పద్దతిలో జీవనోపాదికి ఉపయోగపడేలా వాటిని ఖర్చు చేసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ చేయూత" కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసంతో పాటు ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందిస్తున్నామని తెలియజేశారు.

# లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్, రిజిస్ట్రేషన్ల ద్వారా సర్వేయర్లకు ఆదాయం వచ్చే అవకాశాలు..

-రీ సర్వే కార్యక్రమాల్లో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తాం..

-లైసెన్స్ సర్వేయర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

మే, 17 తెహల్కా

లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైసెన్స్డ్ సర్వేయర్లతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా లైసెన్స్డ్ సర్వేయర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి తమకు శిక్షణ, అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన తర్వాతే లైసెన్సులు జారీ చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్ ప్రక్రియ అమలులోకి వచ్చిందని, తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ప్రక్రియలో కొంతమంది లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో మ్యాపింగ్ విధానం అమలులోకి వస్తుందని, కూసుమంచి గ్రామంలో పైలట్



ప్రాజెక్టుగా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో అమలు చేస్తామని, దీంతో లైసెన్స్ సర్వేయర్లకు పని, ఆదాయం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనపై సానుకూలంగా ఉందని, దీనికి కొంత సమయం అవసరమని తెలిపారు. రీ సర్వే సమయంలో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తామని రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేయించుకున్నా కూడా సర్వేయర్లకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన తర్వాత లైసెన్స్డ్ సర్వేయర్లకు క్రమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సర్వే ఫీజుల పెంపు అనేది జిల్లా స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదని, ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని కలెక్టర్ తెలిపారు. లైసెన్స్



సర్వేయర్ సేవలు అవసరాన్ని బట్టి ఉండే సేవలని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 500 నుంచి 600 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భవిష్యత్తులో క్రమంగా రెగ్యులర్ పని వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు సగటున 200 నుంచి 250 వరకు లావాదేవీలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి లైసెన్స్డ్ సర్వేయర్‌కు వారి పనిని బట్టి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. లైసెన్స్డ్ సర్వేయర్లు ఇచ్చిన వినతులను ప్రభుత్వానికి పంపిస్తామని, కొన్ని విధాన పరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్‌లో ఎవరైనా తప్పులు చేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లైసెన్స్డ్ సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి

-రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్

-ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

మే, 17 తెహల్కా

శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. రైతుల నుంచి కొనుగోలు జరుగుతున్న ధాన్యం నాణ్యత, తూకాల విధానం, రికార్డుల నిర్వహణ, నిల్వ సదుపాయాలు, హమాలి, రవాణా ఏర్పాట్లపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకున్నారు. హమాలి కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..... రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గింజకు సరైన మద్దతు ధర అందేలా చర్యలు



తీసుకుంటోందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా త్వరితగతిన ధాన్యం స్వీకరణ చేపట్టాలని అధికారు లకు ఆదేశించారు. ముఖ్యంగా తూకాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితత్వంతో వ్యవహరించాలని, రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకత పాటించాలని సూచించారు.రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా ధాన్యం కొనుగోలు పూర్తైన వెంటనే సంబంధిత ప్రక్రియలు పూర్తి చేసి వారి బ్యాంకు ఖాతాల్లో త్వరితగతిన డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే కొనుగోలు కేంద్రంలో రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు, విశ్రాంతి ఏర్పాట్లు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని, పరిశీలన సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను కూడా పరిశీలించి, అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం నిల్వ విషయంలో నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రవాణా ప్రక్రియ వేగవంతంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# బిజినెస్

## కిమ్స్ హాస్పిటల్స్ ఆదాయం రూ.474 కోట్లు




హైదరాబాద్ : కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్ హాస్పిటల్స్).. 2025-26 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జనవరి-మార్చి త్రైమాసికానికి గాను స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.473.80 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.65.90 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.370.10 కోట్లుగా ఉండగా లాభం రూ.93.5 కోట్లుగా నమోదైంది. కాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం రూ.1,440.80 కోట్ల నుంచి రూ.1,758.10 కోట్లకు పెరగగా లాభం మాత్రం రూ.302.90 కోట్ల నుంచి రూ.260.70 కోట్లకు తగ్గింది.

## ఎగుమతులు 49 నెలల గరిష్ఠం

న్యూఢిల్లీ: పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలోనూ ఎగుమతులు భారీగా పుంజుకున్నాయి. ఏప్రిల్ నెలలో భారత వస్తు ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 13.78 శాతం వృద్ధి చెంది 4,356 కోట్ల డాలర్లకు (రూ.4.18 లక్షల కోట్లు) చేరాయి. ఎగుమతుల విలువకు ఇది 49 నెలల గరిష్ఠం కాగా.. ఎగుమతుల వృద్ధికి 5 నెలల గరిష్ఠ స్థాయి. క్రూడాయిల్ రేట్లు వేగంగా ఎగబాకిన తరుణంలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతి విలువ సైతం భారీగా పెరగడం ఇందుకు కారణమైంది. గత నెలలో భారత్‌లోకి వస్తు దిగుమతులు కూడా వార్షిక ప్రాతిపదికన 10 శాతం పెరిగి 6 నెలల గరిష్ఠ స్థాయి 7,194 కోట్ల డాలర్లకు (రూ.6.90 లక్షల కోట్లు) చేరుకున్నాయి. దాంతో వాణిజ్య లోటు సైతం 3 నెలల గరిష్ఠ స్థాయి 2,838 కోట్ల డాలర్లకు (రూ.272 లక్షల కోట్లు) పెరిగింది. ఎగుమతుల ఆదాయం, దిగుమతుల వ్యయానికి మధ్య వ్యత్యాసాన్ని వాణిజ్య లోటు అంటారు. 2025 ఏప్రిల్‌లో లోటు 2,710 కోట్ల డాలర్లుగా నమోదు కాగా.. ఈ మార్చిలో 2,067 కోట్ల డాలర్లుగా ఉంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలోనూ దేశ ఎగుమతులు మెరుగైన వృద్ధిని నమోదు చేశాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ అన్నారు.

గత నెలలో పెట్రోలియం ఉత్పత్తులు 960 కోట్ల డాలర్లకు (సుమారు రూ.92,160 కోట్లు), ఎలక్ట్రానిక్ ఎగుమతులు 517 కోట్ల డాలర్లకు (రూ.49,632 కోట్లు) పెరిగాయి. మరిన్ని కొత్త మార్కెట్లకు వస్తువులను ఎగుమతి చేయడం కూడా అధిక వృద్ధికి దోహదపడింది. సింగపూర్, టాంజానియా, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్, మలేషియా, ఆస్ట్రేలియా, వియత్నాం మార్కెట్లకు ఎగుమతుల్లో మంచి వృద్ధి నమోదైంది.

### బంగారం దిగుమతులు 82% జంప్

ఈ ఏప్రిల్‌లో భారత్‌లోకి బంగారం దిగుమతులు వార్షిక ప్రాతిపదికన 81.69 శాతం పెరిగి 562 కోట్ల డాలర్లకు (రూ.53,952 కోట్లు) చేరాయి. వెండి దిగుమతులు ఏకంగా 157.16 శాతం వృద్ధితో 41.1 కోట్ల డాలర్లకు (రూ.3,946 కోట్లు) ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు గణనీయంగా పెరగడం ఇందుకు ప్రధాన కారణమైంది. కేంద్ర ప్రభుత్వం బుధవారం పసిడి, వెండిపై దిగుమతి సుంకాన్ని ఏకంగా రెండున్నర రెట్ల స్థాయికి (6 శాతం నుంచి 15 శాతానికి) పెంచింది. అలాగే, పసిడి దిగుమతులపైనా పరిమితులు విధించింది. కాగా వెండిని పారిశ్రామిక అవసరాలకూ ఉపయోగిస్తుండటంతో సుంకం పెంపు వీటి దిగుమతులపై అంతగా ప్రభావం చూపకపోవచ్చని విశ్లేషకులు అన్నారు. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో బంగారం దిగుమతుల విలువ 24 శాతం ఎగబాకి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి 7,198 కోట్ల డాలర్లకు చేరుకుంది. దిగుమతుల పరిమాణం మాత్రం 4.76 శాతం తగ్గి 721.03 టన్నులుగా నమోదైంది.




### సేవల ఎగుమతులు రూ.3.58 లక్షల కోట్లు

గత నెలలో భారత సేవల ఎగుమతులు 3,724 కోట్ల డాలర్లకు (రూ.3.58 లక్షల కోట్లు) చేరి ఉండవచ్చని అంచనా. 2025 ఏప్రిల్‌లో సేవల ఎగుమతులు 3,285 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. కాగా, గత నెల సేవల దిగుమతులు 1,666 కోట్ల డాలర్లకు (దాదాపు రూ.1.60 లక్షల కోట్లు) తగ్గాయి. గత ఏడాది ఏప్రిల్‌లో 1,691 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. రూపాయి క్షీణత ప్రభావంపై వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, ఎగుమతులకు ఇది సానుకూల పరిణామమే అని అన్నారు.

### ఎగుమతుల్లో 28% క్షీణత

ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంతో పశ్చిమాసియా ఉద్రిక్తంగా మారింది. దాంతో వరుసగా రెండో నెలా ఈ ప్రాంతానికి భారత ఎగుమతులు తగ్గాయి. ఏప్రిల్ నెలలో 28 శాతం క్షీణించి 416 కోట్ల డాలర్లకు (రూ.39,936 కోట్లు) పడిపోయాయి. 2025 ఏప్రిల్‌లో ఈ విలువ 578 కోట్ల డాలర్లుగా నమోదైంది. గత నెలలో పశ్చిమాసియా నుంచి దిగుమతులు సైతం 31.64 శాతం తగ్గి 1,047 కోట్ల డాలర్లకు (రూ.1,00,512 కోట్లు) పరిమితమయ్యాయి. క్రితం సంవత్సరంలో ఇదే కాలానికి దిగుమతులు 1,532 కోట్ల డాలర్లుగా ఉన్నాయి. ఈ మార్చిలోనైతే పశ్చిమాసియాకు ఎగుమతు లు, దిగుమతులు 50 శాతానికి పైగా క్షీణించాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), సౌదీ అరేబియా, ఒమన్, ఇరాన్, బహ్రెయిన్ సహా పలు దేశాలు పశ్చిమాసియా ప్రాంతం పరిధిలోకి వస్తాయి.

గత నెలలో యూఏఈకి ఎగుమతులు 36.39 శాతం తగ్గి 218 కోట్ల డాలర్లకు పడిపోగా.. దిగుమతులు కూడా 34.63 శాతం తగ్గి 407 కోట్ల డాలర్లకు పరిమితమయ్యాయి. సౌదీ అరేబియా కు ఎగుమతులు 2.89 శాతం క్షీణించి 85.2 కోట్ల డాలర్లకు జారుకున్నాయి. సౌదీ నుంచి దిగుమతులు మాత్రం 30.29 శాతం పెరుగుదలతో 384 కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. ఒమన్ నుంచి దిగుమతులు 246.42 శాతం పెరిగి 148 కోట్ల డాలర్లకు చేరాయి.


# స్పోర్ట్స్

## పంజాబ్ కింగ్స్ యాజమాన్యంపై అశ్విన్ ఆగ్రహం




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 టోర్నీ ఆరంభంలో వరుస విజయాలతో దూసుకెళ్లిన పంజాబ్ కింగ్స్.. ఇప్పుడు పీకల్లోతు కష్టాల్లో పడింది. ప్లే ఆఫ్స్‌కు చేరుకునే తొలి జట్టుగా నిలుస్తుందనుకున్న పంజాబ్.. టోర్నీ నుంచే నిష్క్రమించే పరిస్థితికి చేరుకుంది. వరుసగా ఐదు ఓటములను నమోదు చేసి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ సీజన్‌లో పంజాబ్.. రెండు హోం వేదికలను ఎంచుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తీసుకున్న ఆ నిర్ణయంపై భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. జట్టుకు రెండు వేర్వేరు హోం వేదికలను ఎంపిక చేయడం సరైన విధానం కాదని తెలిపాడు. 'కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్.. వంటి విజయవంతమైన జట్లు తమ హోం మ్యాచ్‌లను ఒకే వేదికపై ఆడుతున్నాయి. పంజాబ్ మాత్రం ముల్లాన్‌పూర్, ధర్మశాల వేదికలను ఎంచుకుని.. అటుఇటు మారాల్సిన పరిస్థితి వచ్చింది. ఒక వేదికపై ఐదు మ్యాచ్‌లు గెలిచిన తర్వాత మరో వేదికకు మారిన పంజాబ్.. టోర్నీ నుంచే నిష్క్రమించాల్సిన పరిస్థితికి వచ్చింది. పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం అస్సలు సరైంది కాదు. ఇది జట్టు ప్రదర్శనలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ అజేయంగా నిలిచింది. కానీ ధర్మశాల పిచ్ పరిస్థితులు జట్టుకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అక్కడ బ్యాటింగ్ అంత సులువుగా ఉండదు. పిచ్‌కు అలవాటు పడేలోపే జట్టు 20-40 పరుగులు తక్కువ చేస్తోంది. పంజాబ్ వరుసగా ఓడిపోవడానికి కేవలం కెప్టెన్సీ, జట్టు వైఫల్యం కారణంగా చూడకూడదు. వేదిక మార్పు కూడా ప్రధాన కారణాల్లో ఒకటి' అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ఇదిలా ఉంటే, పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఇప్పటి నుంచి ఆడే ప్రతి మ్యాచ్‌లో గెలిచి తీరాల్సిందే. పంజాబ్ తన తదుపరి మ్యాచ్‌ను ఆదివారం ఆర్సీబీతో ఆడనుంది.

## అహ్మదాబాద్‌లో ఐసీసీ సమావేశం.. పీసీబీ చైర్మన్ నఖ్వీ వస్తాడా?




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 ఫైనల్‌కు అహ్మదాబాద్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐసీసీ ఓ కీలక సమావేశం కూడా అక్కడే జరగనుంది. రాబోయే ఐసీసీ త్రైమాసిక సమావేశాలు భారత్‌లో జరగనున్నాయి. దీనికి అహ్మదాబాద్ వేదిక కానుంది. మే 21న చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీ వర్చువల్ సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత మే 30-31 తేదీల్లో ఐసీసీ బోర్డు ప్రత్యక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రపంచ క్రికెట్ బోర్డుల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. అయితే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ హాజరుపై మాత్రం సందిగ్ధత నెలకొంది. వాస్తవానికి ఈ సమావేశాలను మార్చి లేదా ఏప్రిల్‌లో ఖతార్‌లో నిర్వహించాలని భావించారు. కానీ పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా వాయిదా వేశారు. అనంతరం దీనిని అహ్మదాబాద్‌కు మార్చారు. భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినడంతో నఖ్వీ అహ్మదాబాద్‌కు రాకపోవచ్చనే వార్తలు వస్తున్నాయి. మరోవైపు, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు కూడా నఖ్వీకి ఆహ్వానం అందినట్లు పాకిస్థాన్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై బీసీసీఐ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. పీసీబీ చైర్మన్‌గా నఖ్వీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బీసీసీఐతో మంచి సంబంధాలు లేవు.

## లఖ్‌నవూతో మ్యాచ్.. సీఎస్కేలో అనుభవజ్ఞులే కనిపించలేదు: అంబటి రాయుడు




ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026లో వరుస విజయాలతో దూసుకెళు తున్న చెన్నై సూపర్ కింగ్స్‌ను లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బ్రేక్ వేసింది. శుక్రవారం 7 వికెట్ల తేడాతో లఖ్‌నవూపై సీఎస్కే ఘోర పరాజయాన్ని చవి చూసింది. దీంతో ప్లే ఆఫ్స్ ఆశలు మరింత సంక్లిష్టంగా మారాయి. అయితే సీఎస్కే స్టార్ పేసర్ అన్షుల్ కాంబోజ్.. ఈ మ్యాచ్‌లో పూర్తిగా తేలిపోయాడు. 2.4 ఓవర్లు వేసి ఏకంగా 63 పరుగులు సమర్పించుకున్నాడు. ఎల్‌ఎస్‌జీ బ్యాటర్లు మిచెల్ మార్ష్, పూరన్.. కాంబోజ్‌ను టార్గెట్ చేసి విజృంభించారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'లఖ్‌నవూ మ్యాచ్ సమయంలో సీఎస్కే జట్టును చూస్తే ఆటను నియంత్రించే అనుభవజ్ఞులు మైదానంలో ఉన్నట్లు అనిపించలేదు. అన్షుల్ కాంబోజ్ తీవ్ర ఒత్తిడిలో ఉన్న సమయంలో అతడికి మార్గనిర్దేశం చేసే సీనియర్ల కొరత జట్టులో స్పష్టంగా కనిపించింది. మిచెల్ మార్ష్ దూకుడుగా ఆడుతూ కాంబోజ్ బౌలింగ్‌లో వరుసగా నాలుగు సిక్సర్లు బాదేశాడు. అలాంటి సమయంలో ఎవరైనా అనుభవజ్ఞుడు అతడి వద్దకు వెళ్లి పరిస్థితిని చక్కదిద్దాల్సింది. అతడి దగ్గరకి వెళ్లి..'కాస్త ప్రశాంతంగా ఉండు.. ఒత్తిడి లేకుండా బౌలింగ్ చేయ్.. నీకు మేమున్నాం' అనే భరోసా ఇవ్వాల్సింది. వికెట్ కీపింగ్ చేస్తోన్న సంజు శాంసన్ కూడా ఆ పరిస్థితిని మార్చేందుకు ప్రయత్నించలేదు. స్లో బాల్ వేయాలా? యార్కర్ వేయాలా? వంటి సూచనలు ఇచ్చి కాంబోజ్ ఆలోచనలను కాస్త మళ్లించే ప్రయత్నం చేయాల్సింది. అన్షుల్ ఈ సీజన్ మొత్తం అద్భుత ప్రదర్శనలు చేశాడు. అతడికి లఖ్‌నవూతో మ్యాచ్ ఓ పీడకల. అన్షుల్ వేసిన బంతుల్లో ఎలాంటి తప్పు లేదు. మార్ష్ బ్యాటింగ్ కారణంగానే భారీ షాట్లు వచ్చాయి' అని రాయుడు వివరించాడు.

# హీరో రామ్ దర్శకత్వంలో సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్

-వీర పాత్రలో హీరో రామ్ సరికొత్త అవతారం



హీరో రామ్ పోతినేని తన కెరీర్‌లో మరో కీలక అడుగు వేయబోతున్నారు. నటుడిగా తన వైవిధ్యాన్ని ఎప్పటికప్పుడు నిరూపించుకుంటూ వచ్చిన రామ్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'తో తొలిసారి లిరిసిస్ట్‌గా మారి ప్రశంసలు అందుకున్నారు. అంతేకాదు, గాయకుడిగానూ తన గాత్రాని వినిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. ఇప్పుడు తన 23వ చిత్రంతో దర్శకుడిగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం స్టైలిష్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనుంది. తెలుగు సినిమాలో అరుదుగా కనిపించే ఈ జోనర్‌పై ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. కొత్తగా శ్రీకారం చుట్టిన ఈ చిత్రాన్ని రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని నిర్మించనున్నారు. ఈ చిత్రంతో రామ్ పోతినేని నటుడి నుంచి దర్శకులుగా మారిన ఎన్టీఆర్, కృష్ణ, పవన్ కళ్యాణ్ వంటి స్టార్స్ జాబితాలో చేరడం విశేషం. మేకర్స్ విడుదల చేసిన బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో రామ్ పోషిస్తున్న 'వీర' పాత్రను పరిచయం చేశారు. లెదర్ జాకెట్‌లో వెనుక నుంచి కనిపిస్తున్న రామ్ లుక్ డార్క్, ఇంటెన్స్, రగ్గడ్ వైబ్‌ను క్రియేట్ చేస్తోంది. అతని స్టైలిష్ వి-కట్ హెయిర్‌స్టైల్ పాత్రలోని అగ్రెసివ్ యాటిట్యూడ్‌ను ప్రతిబింబిస్తోంది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో కనిపిస్తున్న ఎరుపు రంగు 'విఅక్షరం... 'వీర'తో పాటు తిరుగుబాటు, ఆధిపత్యానికి సంకేతంగా నిలుస్తోంది. ఇరువైపులా కనిపించే స్కైస్క్రేపర్స్ క్రైమ్‌తో నిండిన వాతావరణాన్ని సూచిస్తున్నాయి. 'ది స్టోరీ ఆఫ్ ఎ లోన్ వూల్ఫ్ అనే ట్యాగ్‌లైన్ ఒంటరితనం, మానసిక సంఘర్షణలతో నిండిన పాత్రను సూచిస్తోంది. దర్శకుడిగా రామ్ పోతినేని స్వయంగా రూపొందించిన కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా ఓ కొత్త తరహా అనుభూతిని ఇవ్వబోతోంది. 'వీర' పాత్రలో రామ్ ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని అవతార్‌లో కనిపించనుండగా, పోస్టర్ నుంచే ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్‌లో ప్రారంభం కానుండగా, ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# పర్సంటేజీ విధానానికి నిర్మాతలు సానుకూల స్పందన



ఎటువంటి ఇబ్బందులు లేకుండా 'పెద్దిసినిమా జూన్ 4న ఆరోగ్యకర వాతావరణంలోనే విడుదలవుతుందని, ఆ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని నిర్మాత దిల్ రాజు తెలిపారు. నిర్మాత, ప్రదర్శన, పంపిణీ రంగాలకు చెందిన సభ్యుల సంయుక్త సమావేశం శుక్రవారం ఉదయం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ప్రదర్శక రంగానికి సంబంధించిన 'శాతాల విధానం' పై చర్చించారు. ఈ సమస్యకు ఒక సముచిత పరిష్కారం కనుగొనేందుకు, శాతాల వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించేందుకు గాను ఒక ఉప కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ ఉప కమిటీ తన విధులను నిర్మాతలు డి. సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, కె. ఎల్. నారాయణ, కె. అశోక్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వర్తిస్తుంది. తదనుగుణంగా నిర్మాత, ప్రదర్శక, పంపిణీ రంగాల సభ్యులతో కూడిన పై ఉప కమిటీకి నిర్మాణ రంగం నుంచి వై. సురేందర్ రెడ్డి, వై. సుప్రియ, వై. రవి శంకర్, బి. బాపినీడు, చెరుకూరి సుధాకర్, జి. శ్రీనివాస్ కుమార్, టి. ప్రసన్న కుమార్, అలాగే ప్రదర్శన రంగం నుంచి వి. ప్రతాప్ రెడ్డి, టి. బాల్గోవింద్ రాజ్, కె. అనుపమ్ రెడ్డి, పి. శ్రీనివాస రావు, జి. వీరనారాయణ బాబు, కె. వంశీ కిషోర్ (చిన్ని), ఎం. విజేందర్ రెడ్డి, పంపిణీ రంగం నుంచి డి. విష్ణు మూర్తి, వి. వీరనాయుడు, ఎన్. సుధాకర్ రెడ్డి, ముత్యాల రామదాసు, ఎన్. నాగార్జున, బి. మధుసూదన్ రెడ్డి (ఠాగూర్ మధు), శ్రీ ధీరజ్ మొగిలేని సభ్యులుగా నామినేట్ చేయాలని నిర్ణయించారు. ఈ సభ్యులందరూ రెండు నెలల్లో ఒక నివేదిక ఇవ్వాలని ఫిల్మ్ ఛాంబర్ ఆదేశించింది. ఈ సమావేశం అనంతరం దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ,'ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఫిల్మ్ ఛాంబర్‌లో మీటింగ్ జరిగింది. సమస్యలపై చర్చించి, పరిష్కరించుకున్నాం. ఎగ్జిబిటర్లు కోరుతున్న పర్సంటేజీ విధానానికి నిర్మాతలు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు ఓ కమిటీ ఏర్పాటుకానుంది. ఏ, బీ, సీ.. ఇలా ఆయా సెంటర్లలోని థియేటర్‌ను బట్టి పర్సంటేజీని కమిటీ నిర్ణయిస్తుంది అని తెలిపారు.

# లీలావతిగా కీలక పాత్ర



అభిషేక్ నామా దర్శకత్వంలో విరాట్ కర్ణా నటించిన 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' చిత్రం జూలై 3న థియేటర్లలో విడుదల కానుంది.ఈ నేపథ్యంలో అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. ప్రతీ అప్‌డేట్‌తో ఈ చిత్రంపై బజ్ నెక్స్ట్ లెవల్ కి చేరుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, గ్లింప్స్, సాంగ్స్ సినిమాపై మ్యాసీవ్ బజ్ క్రియేట్ చేశాయి.తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి అనసూయ భరద్వాజ్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. 'లీలావతి' పాత్రలో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, మిస్టీరియస్‌గా కనిపిస్తోంది.సంప్రదాయ తెలుపు చీరలో, ట్రైబల్ జ్యూవెలరీతో అనసూయ కనిపించిన తీరు పాత్రలోని తీవ్రతను ప్రతిబింబిస్తోంది. లీలావతి పాత్ర కథలో ఎంతో కీలకంగా ఉండబోతోందనే ఫీల్ ఈ పోస్టర్‌తోనే స్పష్టమవుతోంది.ఈ సినిమాలో నభా నటేష్, ఐశ్వర్యా మీనన్, రిషబ్ సాహ్నీ, జగపతి బాబు, గరుడ రామ్, మహేష్ మాంజ్రేకర్, జయప్రకాశ్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ నిర్మాణంలో వస్తున్న 'నాగబంధం' పౌరాణికం, చరిత్ర, యాక్షన్ అంశాల కలయికగా రూపొందుతోంది.”నాగబంధందేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులను అలస్తుందనే నమ్మకంతో ఉన్నాం అని మేకర్స్ అన్నారు.

# సలార్ రాజు దొరికాడా.. లేదా?



జీ5 ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో డిఫరెంట్ వెబ్ సిరీస్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది. అదే “మేము'కాప్'లం”. ఈనెల 22 నుంచి ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్‌పై మరింత ఆసక్తిని పెంచేలా ట్రైలర్‌ను విడుదల చేశారుమహాదేవపట్నం అనే ప్రాంతంలో కథ మొదలవుతుంది. అయ్యగారు వారసుడొచ్చాడండోయ్.. అని పాలేరు అని అరిచి మరి చెబుతాడు. అప్పుడు గజపతిరాజు పాత్రలో నటించిన నాగబాబు ఆనందపడతాడు. సలార్‌రాజు తన వారసుడు అని ప్రకటిస్తాడు. అయితే అనుకోకుండా ఆ సలార్ రాజు కనిపించకుండా పోతాడు. దీంతో ఊరంతా గందరగోళంలో పడుతుంది. ఇంతకీ సలార్ రాజు ఎవరో కాదు.. కోళ్ల పందెల్లో పాల్గొనాల్సిన కోడిపుంజు. దీన్ని వెతకటానికి ఇద్దరు పోలీసులు(గెటప్ శీను, రవితేజ నన్నిమల) ఊళ్లోకి వస్తారు. సలార్ రాజు కనిపించకపోవటం వల్ల..ఎవరికి లాభం అనే కోణంలో పోలీసులు అన్వేషిస్తుంటారు. అయితే వారికి ఊళ్లో మరో సమస్య కనిపిస్తుంది. ఇంతకీ సలార్ రాజు దొరికాడా? లేదా? అనే విషయాలు తెలియాలంటే ఈనెల 22న జీ5లో స్ట్రీమింగ్ కానున్న ఈ వెబ్ సిరీస్ చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. నాగబాబు ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్‌ను రా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బి.వి.ఎస్. రవి, కౌముది కె నేమాని నిర్మాతలుగా ప్రదీప్ మద్దాలి క్రియేటివ్‌తో కలిసి రూపొందించింది. 'వికటకవి' డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. శోభన్ చిట్టుప్రోలు కథను అందించారు.

# 'పెద్ది'లో రామ్ బుజ్జిగా దివ్యేందు శర్మ



హీరో రామ్ చరణ్ నటిస్తున్న రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో నిర్మాత వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై 'పెద్ది'ని భారతీయ సినిమాకు కొత్త అనుభూతిని ఇచ్చే విజువల్ స్పెక్టకిల్‌గా రూపొందించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను ఈనెల 18న ముంబైలో గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈలోగా మేకర్స్ మరో సర్ప్రైజ్ ఇచ్చారు. ఈ చిత్రంలో మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు శర్మ పోషిస్తున్న పవర్‌ఫుల్ పాత్ర 'రామ్ బుజ్జి'ని పరిచయం చేస్తూ వీడియో రిలీజ్ చేశారు. క్రికెట్ మైదానంలో రామ్ బుజ్జి ఎంట్రీ ఇచ్చిన తీరు, అతని బాడీ లాంగ్వేజ్, రగ్గడ్ యాటిట్యూడ్ పాత్రలోని ఇంటెన్సిటీని బలంగా చూపించాయి. దివ్యేందు శర్మ స్క్రీన్ ప్రెజెన్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలిసి వీడియోకి మాస్ వైబ్ తీసుకొచ్చాయి. దీంతో రామ్ బుజ్జి పాత్ర సినిమా కథలో ఎంత కీలకంగా ఉండబోతోందోనన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత పెరిగింది. 'పెద్ది' జూన్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, జూన్ 3న ప్రీమియర్స్ ప్రారంభం కానున్నాయి.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR,
EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com